Reg. No. M. 3152.

7-10-49 శుక్రవారము

ESTD 1930

# జమీన్‌రైతు

2 అణా

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 40



6



7



1



2



3

# ఇదీ పాకిస్థాన్!

[ 'జమీన్‌రైతు' కరాచీవిలేఖరి ]

ఇటీవలజరిగిన సక్కూరు కలహాలకుముందు పాకిస్థాన్ విడిచివెళ్ళే కాందిశీకుల సంఖ్య అంత ఎక్కువ వుండేదికాదు. సరాసరిన వారానికి 50 మంది కాందిశీకులు భారతదేశానికి వస్తుండే వారు. అదే, ఈ సక్కూర్, హైదరాబాద్ సంఘటనలు జరిగాక ప్రతివారం వెయ్యిమంది హిందువులు పాకిస్థానునుంచి భారతదేశానికి వచ్చేస్తున్నారు. కాందిశీక శిబిరంగావున్న స్వామినారాయణాలయానికి ప్రతిరోజు ఇన్నూరుమందికి పైగా చేస్తున్నారు. ఇక్కడవీరికి ఉచితంగా ఆహారం, స్థలం ఇస్తారు. గుడి నిండిపోయింది గనుక, మిగిలిన వాళ్లందరికీ టెంట్లలో (గుడారములు) వసతి యం ఇస్తున్నారు. (ఫొటోచూడండి). ఇక్కడి నుంచి వెళ్లటానికి ఈ కాందిశీకులకు ఏమాత్రం ఆలస్యంచేయకుండా, భారత హైకమీషనర్ వీరికి ప్యాస్‌పోర్టులిచ్చి, మిలిటరీ ట్రక్కుల్లోగాని, ఒంటెలబండ్లలోగాని ఎక్కించి కరాచీ హార్బరుకు తీసుకపోయి వదిలిపెట్టారు. దీనికయ్యేఖర్చు సింధు ఇవాక్యుయేషన్ కమిటీవారు భరిస్తారు. ఇక్కడి నుంచి బొంబాయివరకు ఉచితంగా రావటానికి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## హిందువులు "సింధు" విడిచి వెళ్ళటం దేనివల్ల?

ముఖ్యమైన కారణములు భారతీయులందరికీ తెలిసినవే.

(1) వాళ్లయిండ్లు, భూములు, అంగళ్లు- అన్నిటినీ ముస్లిం శరణార్థులకి స్వాధీనంచేరు. వీరికిఇళ్లులేవు.

(2) వాళ్లను నిరాదరంతో చూస్తారు. బూటు పాలీషువేసే ముస్లింకుర్రాడుకూడ ఒకహిందువును తిట్టాడు: "కాఫిర్" అనిపిలుస్తాడు.

(3) వారిఆడవాళ్లను, అక్కచెల్లెళ్లను కన్నకూతుళ్లను అవమానపరుస్తారు.

(4) సాంఘిక జీవనం సున్న

(5) పూజచేసుకొను గుళ్ళుకానీ, గురుద్వారాలు కానీ లేవు.

(6) వాక్స్వాతంత్ర్యము లేదు. పత్రికల కింక కంటె స్వేచ్ఛ శూన్యం.


(7) హిందూఆలయాలను, గురుద్వారాలను మసీదులుగాను, మాంసపుదుకాణాలగాను మార్చివేశారు.

(8) గుడిలో దేవుని విగ్రహాలను ముక్కలు చేశారు, పవిత్ర గ్రంథాలను చింపివేశారు, ఆ కాగితాలను పొట్లాలు కట్టుకోను వాడుకొంటున్నారు.

సింధూ హైదరాబాదులో బ్రహ్మసమాజ మందిరాలు జామ్మామసీదులయ్యాయి. ఆర్యసమాజ భవనాలు, చెప్పులషాపులుగా మారాయి. కరాచీలోని ఈశ్వర దేవళం, టీ కొట్టుగా మారింది దానిపేరు "క్రిస్టల్ కేఫ్"!

ఇలాంటి పరిస్థితులలో మానమర్యాదలలో ఏ హిందువు జీవించగలడు? ఇన్నివున్నా కొందరు హిందువులు ప్రశాంతంగా ఇక్కడే బ్రతికి దలచారు. కానీ ముస్లింలూ, ప్రభుత్వం వారిని బ్రతికనిస్తేగా! ముస్లింపత్రికలు హిందువులయిండ్లను బలవంతంగా ఆక్రమించుకొంటారు. వాళ్ళ షాపులను ప్రభుత్వం ఏదో సాకుచూపి ముస్లింల హస్తగతం చేస్తుంది. సంఘంగా బ్రతకడమనేది శుద్ధ అబద్ధం. కరాచీలో హిందువులంతా సాయంకాల మైతే, చీట్లాడుకొంటూనో, సినిమాలకువెళ్ళో, కాలం గడుపుకొంటారు. వారికి మిత్రులన్నవారు గానీ, చుట్టాలనేవారుగానీ లేకపోయిరి, కాకుంటే ఏదో ఓ పుస్తకం చదువుకుంటూ సాయంకాలం వెళ్ళదోస్తారు.

—తరువాత 8-వ పేజీలో





9

### బొమ్మల వివరం

★

ఈ పేజీలో ప్రచురించిన బొమ్మల వివరం 4-వ పేజీలో చూడండి



4



5

ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్యమిచ్చే ఆహారానికి—ఆనందమిచ్చే కాఫీకి

లక్ష్మీ కేఫ్ ✓

బ్రాహ్మణ భోజన-కాఫీహోటల్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

ప్రారంభ సుదినం * 12-10-49

అందరువిచ్చేసి ఆతిథ్యం స్వీకరించండి

# నెల్లూరు నలుచెరగుల్లో

— విమర్శకుడు —

## పెన్నకు బ్రిడ్జి

శాంక్షనైంది. 27 లక్షలు. రేపు 10 తేది కేం దను నిర్ణయం. 20 తేది యింజనీరు ఏయములయ్యం గారుకూడా వస్తున్నారు. అప్పర్కు యాప్పర్కు మనుష్యులు వడిచేదారిగా కమఖ్యార్ వద్దమాత్రం 60 అడుగులట.

2 సంవత్సరములకు బ్రిడ్జి ఏర్పడగలదు. ఇప్పుడుండే రైల్వేవంతెనకు రూపు పరిష్కార చేస్తారు.

ఇక నెల్లూరుకు సింహపురమైనది రైల్వేస్టేష నండి. ఈశని వివాహంలో రైల్వేలస్టేషి?

## లంచాల విచారణ

రాపూరు తహశీల్ దార్ అమీర్ సాహెబ్ వగైరాల లంచాలవిచారణ ట్రిబ్యూనల్ తరుగా 5,6 తేదులలో జరిగింది. కొందరు ప్రాసిక్యూషన్ సాక్షులు అయినతర్వాత తహశీల్ దార్ పక్షాన, ఆయన తమ వద్ద లంచంతీసుకోలేదని, రలీఫ్ పాపులు యివ్వని కారణంతో కొందరు కడుపు మంటతో ఈ కృషి చేశారని చెప్పైనా విమర్శలు చెప్పినారటు డిఫెన్సుసాక్షులు.

తహశీల్ దార్ పక్షపు డిఫెన్సుసాక్షులు:- (1) బోయిళ్ల వెంకట్ వర్సారెడ్డి (2) సైదాపురం సూరాయ సుబ్బులురెడ్డి (3) కలిమిలి వెంకటరమ ణయ్య (4) నలజూరు వర్సారెడ్డి (5) మలిరెడ్డి ఆదినారాయణరెడ్డి ప్రభృతులు. విచారణ పూర్తి అయింది. ఆర్డిమెంటు కాకినాయుడువారిని పంప మన్నారట.

## జిల్లాబోర్డు ఎలెక్షన్

5 తేది గోపాలరెడ్డిగారు వచ్చారు. కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యులు, కొందరు జిల్లాలోని పెద్దలు, జిల్లాబోర్డుసభ్యులు కొందరు సమావేశ మైనారు. ప్రెసిడెంటు నియామకం విషయంలో గోపాలరెడ్డిగారి యిష్టప్రకారం పోతామన్నారు బాలాపు అంటేనుసభ్యులు. ఏ. కె. కోదండరామి రెడ్డి, వెంకురామానాయుడు గార్లతో గోపాలం రెడ్డిగారు మాట్లాడి పరస్పరద్వేషాలు పెట్టుకో కుండా అందరూ ఏకమొకంగా పోవలసిందనిసలహా చెప్పారట. అంతే యిక్కడికయింది. గోపాలం రెడ్డిగారు 6 తేది ఉదయంవెళ్లిపోయినారు. ఎవరు ప్రెసిడెంటా అనేది యింకా తేలలేదు. తిరుగా యామాసువర్గాలు మరాగ్రివు పోయివున్నారు. ఏదోఒకటి తేల్చుకోవలెస్తారు.

ఒకటేమాత్రం ఖాయం. రామకృష్ణారెడ్డికి యిదటి పక్షంలో 32 లేక 33 మందిన్ని ఒక వారికపోతారుగాని చీలికలువుండవు.

చివరివార్త:- కొందరు పెద్దలు రామకృష్ణా రెడ్డిగారిని, రెండవపక్షంవారిని కలపడానికికూడా కృషిచేశారు. విఫలమయింది.

అయితే అందరూ ఏకీభవించి పోవడంమాత్రం జిల్లాకు క్షేమం. ఒక సంవత్సరంలో జనరల్ యెలెక్షన్లు రాబోతున్నవి. ఇప్పటినుండి అందరూ కలిసి పనిచేస్తే మంచి సభ్యులను ఏరితేవచ్చు. లేకుంటే జిల్లాబోర్డు నరేపడుతుంది. క్రొత్త ఎన్ని కల్లో ఈ జిల్లాకు రాష్ట్ర, కేంద్రాసిల్లాచే 18 స్థానాలదాకా రాబోతున్నవి. ఎవరూ పదవుల కోసం పోట్లాడుకోనక్కర్లేకుండానే సమనుకో వచ్చు. అన్నివిధాల క్షేమంగావుంటుంది. ప్రజా సేవకు ఎంతైనా అవకాశంవుంది. వీరిలో వీరికి అం తర్యభేదాలు ఏర్పడివవంటే రాంగలు, తోరులో తులుదేరి కళ్ళలంకేస్తారు.

ప్రజలకోసరం సభ్యులుగాని, సభ్యులకోసరం ప్రజలుకారనే సత్యాన్ని యెవ్వరూ మరవ కుం డుదుగాక—

మరొకమాట: జిల్లారాజకీయాల్లో బస్వారాజు గోపాలరావు, పి. వి. కృష్ణయ్యలాంటి ఒకరిద్దరి టవుణ పెద్దల సాహచర్యంకూడా పొందడము మంచిదని మా సలహా.

## 'ప్రజారాజ్యానికి' జవాబు

రాజీ—గీకీ అంటున్నారుమనకు మూడవ కంటి అం దుకు అడ్డురాకూడదనే ధ్యాసంతో యూసంచి కలో జవాబివ్వ వందులకు రామకృష్ణారెడ్డిగారు మన్నింతురుగాక—

అడ్డుతగలని ముక్కలు ఒకటిరెండు:- ధనా ఢ్యులైన జమీందార్లపీడ వదలించడానికి పుట్టిన "జమీన్ రైతు" ధనవంతులకు గులాంగిరిచేస్తున్న దనడం సత్యేతరం — సత్యేతరం. కావాలంటే రంగాగారినే అడగవచ్చు. 'జమీన్ రైతు' ఒక ఉద్యమంకోసరం పుట్టింది, కృషిచేసింది, చేస్తు

—కొరవ 8 వ పేజీలో


# రసికహృదయాల నుర్రూతలూగించుచున్న చిత్రరాజమునకు

## ఆంధ్రదేశమంతటా అఖండ స్వాగతం

## అక్టోబరు 8 తేదినుంచి ఈక్రింది కేంద్రములలో 2-వ వారం



| | | |
|---|---|---|
| వినాయక | -- | నెల్లూరు |
| లక్ష్మి | — | విజయవాడ |
| అశోకా | — | రాజమండ్రి |
| గోపాలకృష్ణ | — | ఏలూరు |
| వెల్కం | — | భీమవరం |
| బృందావనం | -- | మచిలీపట్టణం |
| న్యూ సిటీ | -- | గుంటూరు |
| స్వరాజ్య | -- | తెనాలి |
| పూర్ణా | -- | విజయనగరం |
| మెజస్టిక్ | -- | కాకినాడ |
| శాయిబాబా | -- | కర్నూలు |
| రోనక్ | -- | కడప |
| రఘువీర | -- | అనంతపురం |
| ప్రిమీల | -- | చిత్తూరు |
| పారమౌంటు | -- | సికింద్రాబాద్ |
| మార్కండేయ | -- | వరంగల్లు |
| జ్యోతి | -- | బరంపురం |

7—10—49 నుంచి

| | | |
|---|---|---|
| పారగాన్ | -- | మద్రాసు |

9—10—49 నుంచి


| | | |
|---|---|---|
| ప్రభాత్ | -- | బళ్ళారి |

భరణీ వారి

# లైలామజ్ను

భానుమతి...నాగేశ్వరరావు
సి.యస్.ఆర్...శివరావు...కృష్ణమూర్తి...లక్ష్మీ
శ్రీరంజని..హేమలత..లలిత..పద్మిని

డైరెక్టర్... ...కృష్ణ



రచన: సముద్రాల — ఫోటో: పి. ఎల్. రంగా — సంగీతము: సుబ్బరామన్ — నృత్యము: రాఘవయ్య

# పాకిస్తాన్ జాబు

[ మెదటికేజీ కొరవ ]

హిందువులు ఎక్కువమంది, స్వామీ నారాయణాలయంలో వుంటున్నారు. రెండు మాసాల ముందు ఈ ఆలయ మందిరాన్ని హిందువులకే వదిలిపెట్టామని, కరాచీ పరిపాలకులొక్క మాట అన్నారు. ఈమందిరంలో 100 అంతస్థులున్నాయి. అన్నిరోజుల్లు బాగా చేయబడివున్నాయి. భారత హైకమీషనర్ ఉద్యోగస్థం వుండేది ఇక్కడే .మీ "జమీన్ రైతు" విలేఖరి కూడా ఇక్కడే వుంటూడు. వుంటే వంద అంతస్థులోను ఇప్పటికే 30 ముస్లింలపాలు చేయబడ్డాయి. ఒక వారంనుంచి హిందువులు ఎక్కడా కాపురం లేని ఇండ్లలో ముస్లిం కుటుంబాలు చేరిపోతున్నారు. [illegible]

[illegible]

నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో

S C. No 95 of 49

[illegible] —వాదులు.

[illegible] —ప్రతివాదులు

[illegible] 18-10-49 తేదీకి వాయిదా వేయబడినది. [illegible] 10 గంటలకు [illegible] కోరడమైనది.

[illegible]

వాదితరపున అడ్వకేటు

## Tenders for Road Works

★

"Tenders will be received by the Commissioner, Nellore Municipality Nellore up to 4 P. M. on 21-10-49 individually for Road works and other Municipal works costing about Rs. 18000/- which will be opened by him at 4-30 P. M. on the same day. The tenders should be in the prescribed form obtainable on payment of Re. 1/- for each work in case of masonary works and Re. 1/- in case of all the road works collectively. Further details can be had from the Municipal Engineer Nellore on application.

D. *Viswanatha Reddy*
Commissoner.




Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvari st. Nellore.